# పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**రాప్తాడు పీ.హెచ్.సీలో పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే**

**5ఏళ్ల లోపు పిల్లలు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించుకోవాలన్న సునీత**




**అనంతపురం,జూన్28.అక్షర టైమ్స్:-** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అక్కడికి వచ్చిన చిన్నారులు, తల్లిదండ్రులను ఆప్యాయంగా పలుకరించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఉదయాన్నే పోలియో చుక్కలు వేయించుకునేందుకు వచ్చిన వారందర్నీ అభినందించారు. అనంతరం ఆమె స్వయంగా పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించే బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు. అక్కడక్కడ కొందరు దీని పట్ల నిర్లక్ష్యం వహించడం వలన ఇంకా 100శాతం పోలియో నిర్మూలన సాధ్యం కాలేదన్నారు. అయితే ఆ లక్ష్యానికి దగ్గరగా ఉన్నామని.. నిండైన జీవితానికి రెండు చుక్కలు వేయించాలన్నారు. ఆదివారం రోజు పోలియో చుక్కలు వేయించుకోని వారికి సోమ, మంగళ వారాల్లో కూడా ఆశా వర్కర్లు, అంగన్వాడీ కేంద్రాల్లో పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరూ ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

## పామిడిలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం



**పామిడి,జూన్28.అక్షర టైమ్స్:-** పామిడి పంచాయతీ పరిధిలోని పి.కొండాపురం గ్రామంలోని దళిత కాలనీలో గల ఆర్డీటీ పాఠశాల వద్ద ఆవరణంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో టీడీపీ మండల దళితనాయకులు మండ్లరాజు దగ్గరుండి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించి వారి జీవిత భవిష్యత్తును కాపాడవలసిందిగా తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సుంకులమ్మ, ఏఎన్ఎం,ఆశా వర్కర్ సులోచన, అంగన్‌వాడీ హెల్పర్ సుంకమ్మ పిల్లల తల్లిదండ్రులు ప్రజలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి

**గుంతకల్,జూన్28.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్లు పట్టణంలో రోటరీ స్కూల్ జరిగిన పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి అనంతరం నైరుతి రెడ్డి మాట్లాడుతూ..చిన్నారుల భవిష్యత్తుకు రక్షణ కవచం పల్స్ పోలియో. రెండు చుక్కలు రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యతని తెలిపారు.ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని.పల్స్ పోలియో చుక్కలు పిల్లలకు ఆరోగ్యకరమైన జీవితం అందిస్తున్నారు.రెండు చుక్కల మందుతో పోలియో చుక్కల రహిత సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు.అలాగే ప్రతి ఒక్కరు పట్టణంలో మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో చిన్నారులు మరియు చిన్నారు తల్లిదండ్రులు తో పాటు పార్టీ వైసిపి జిల్లా కార్యదర్శి డ్యామ్ వాలి,సీనియర్ నాయకులు కాకర్ల నాగేశ్వరరావు ,రాధాకృష్ణ,రాము,వాలింటీర్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు పవన్,యూత్ వింగ్ పట్టణ కార్యదర్శి చిన్న,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## గుంతకల్లులో చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్,జూన్28.అక్షర టైమ్స్:-** ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణంలో గల ఆదివారం ఉదయం పల్స్ పోలియో చుక్కలు స్వయంగా మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు అలాగే మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు గుంతకల్లు మరియు ప్రాంతాలలో ఆదివారం పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఐదేళ్లు లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారులు వేయించుకొని ప్రతి ఒక్క చిన్నారులు నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించుకొని సంతోషంగా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కలు నిండు జీవితానికి పోలియో చుక్కలు ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్,జూన్28.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు పగుంతకల్ పట్టణం లో గల పల్స్ పోలియో చుక్కలు ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి అని వేయించుకోవాలని అన్నారు ఆదివారం ఉదయం పోలియో పల్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు మందు వేసి ప్రజలకు ఉద్దేశించి మాట్లాడుతూ పోలియో రహిత సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు అలాగే ఐదేళ్ల లోపు ప్రతి ఒక్క చిన్నారులు అందరూ పట్టణంలో చుట్టుపక్కల మరియు ప్రాంతాల్లో నుంచి అందరూ వచ్చి పల్స్ పోలియో చుక్కలు వేయించుకొని నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు అందరూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కోరుకున్నారు.



## పామిడిలో ఘనంగా హిందుసామ్రాజ్య దినోత్సవం



**పామిడి,జూన్28.అక్షర టైమ్స్:-** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా వందలాదిమంది హిందువులు పామిడి పట్టణంలోని పురవీధుల గుండా పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి శ్రీసరస్వతి విద్యామందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ జిల్లానాయకులు, ఏడీసీసీ బ్యాంక్ జిల్లా మాజీ అధ్యక్షులు పామిడి యం.వీరాంజనేయులు, ఆర్ఎస్ఎస్ జిల్లానాయకులు, మండల నాయకులు విశ్వనాథ్ జోజోదేకుమార్,జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశంలో హిందుసామ్రాజ్య విస్తరణ, హిందూ కుటంబాల సంరక్షణకు ఛత్రపతి శివాజి మహారాజ్ చేసిన సేవలను ఆర్ ఎస్ ఎస్ జిల్లా సహ ప్రచారక్ వివరించారు. ఈ కార్యక్రమంలో పామిడి బిజెపి నాయకులు అంజనాయక్, కుమారస్వామి,పవన్ కుమార్,కొడివెండ్లకుమార్,మనోజ్ కుమార్,పుల్లాచౌదయ్య,నల్లప్పరెడ్డి, మేస్త్రి పుల్లయ్య,పట్రా శ్రీనివాసులు,పుంజా. నాగరాజు, ఓబులేషుయాదవ్, పెట్రోల్ రామాంజనేయులు, నరేంద్ర. ఎన్ వి సుబ్రహ్మణ్యం, బాలనారాయణ గుప్తా,అంగజాలమంజునాథ్, ఎంసి రవి,గంగాధర, శివకుమార్. బెస్త కార్తీక్,బెస్త నరేంద్ర తదితర హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యుత్ లైన్మెన్ నరేంద్ర మృతి





**పామిడి/గార్లదిన్నె,జూన్28.అక్షర టైమ్స్:-** మండలంలోని గజరాంపల్లి గ్రామానికి చెందిన బోయ నరేంద్ర (37) శనివారం రాత్రి ద్విచక్ర వాహనంపై 44వ జాతీయ రహదారి మీదుగా అనంతపురం వైపు నుంచి పామిడికి వస్తుండగా గార్లదిన్నె మండలంలోని కనుంపల్లి గ్రామసమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుని తండ్రి నాగేష్ కూడా విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తూ మూడు సంవత్సరాల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగిందని, ప్రథమ పుత్రుడైన నరేంద్రకు విద్యుత్ శాఖ వారు హెల్పర్ గా ఉద్యోగం ఇవ్వడంతో గత రెండు నెలల క్రితం ఉద్యోగం పర్మనెంట్ కావడంతో పుట్టపర్తి జిల్లా కేంద్రంకు బదిలీ చేయడమైనదని, వారానికి ఒక్కసారి పామిడిలోని తన స్వగృహమునకు వచ్చి పోయేవాడన్నారు. మృతునికి భార్య స్వర్ణలత, కూతురు రుచిక, నాట్యశ్రీ, తల్లి తమ్ముడు కలరు. గార్లదిన్నె పోలీసులు కేసు నమోదు చేసుకొనిని, దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.పామిడి ప్రభుత్వ ఆసుపత్రి యందు పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబంలో నాలుగు ఏళ్ళు లోపల ఇద్దరు ఉద్యోగస్తులైన తండ్రి కొడుకు అకాల మరణాలవల్ల కోల్పోవడంతో మృతునికి ఇద్దరు ఆడపిల్లలే కావడంతో కుటుంబ సభ్యులు, భార్యా పిల్లలు, బంధువులు పార్తివదేహంపై పడి ఆర్థనాదాలతో విలపించడంతో చూపరులను కలుషితం చేసినది. ఆసుపత్రి ప్రాంగణమంతా శోకసముద్రంలో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ విద్యుత్ శాఖ పుట్టపర్తి జిల్లాఎస్సీ జంగం మోతేష్ కుమార్, గుత్తి జేయవో వెన్సెంట్ కుమార్,పాల్గొని అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 25,000 భార్య స్వర్ణలతకు అందజేశారు. పామిడి మండలం విద్యుత్ శాఖ సిబ్బంది,తదితర బంధువులు స్నేహితులు పాల్గొని విలపించారు.

## ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించండి



**పెద్దవడుగూరు,జూన్28.అక్షర టైమ్స్:-** పోలియో రహిత సమాజనిర్మాణానికి ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియోచుక్కలు వేయించాలని డాక్టర్ పుష్పలత అన్నారు ఆదివారం మండల కేంద్రమైన పెద్దవడుగూరు ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి చిన్నారులకు పోలియో చుక్కలు వేసికార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ.. పల్స్ పోలియో ప్రతి చిన్నారికి రక్షణకవచమని అన్నారు. పోలియో వ్యాధిని పూర్తిగానిర్మూలించాలంటే ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికిపోలియో చుక్కలు అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యంచేయకుండా తమ పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియోచుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త సంజీవమ్మ ఆశా వర్కర్లు,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించండి



**పెద్దవడుగూరు/పామిడి,జూన్28.అక్షర టైమ్స్:-** పామిడి మండలంలోని గజరాంపల్లి గ్రామంలో చిన్నారులను పోలియో రహిత భారత నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని డాక్టర్ సుధాకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ, "ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని,తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని" కోరారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది సూపర్వైజర్ శ్రీరామ్ రెడ్డి ఏఎన్ ఎం నాగమునేశ్వరి ఆశా వర్కర్ విజయలక్ష్మి అంగనవాడి కార్యకర్తలు లక్ష్మీదేవి స్వప్న చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణదేవరాయల విగ్రహావిష్కరణకు ముదిగుబ్బ నుంచి ఘన బైక్ ర్యాలీ

**శ్రీ కృష్ణదేవరాయల ఆశయాలను స్మరించుకుంటూ కదిరి వరకు ఘనంగా నిర్వహించిన బైకు ర్యాలీ**



**ముదిగుబ్బ,జూన్28.అక్షర టైమ్స్:-** ముదిగుబ్బ మండల బలిజ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో కదిరిలో నిర్వహించిన శ్రీ కృష్ణదేవరాయల వారి విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముదిగుబ్బ మండలం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బలిజ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## మా ఆరాధ్య దైవం పవన్ కళ్యాణ్

**సంస్థాగత నిర్మాణ కమిటీ సభ్యునిగా ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాము..**

**జనసేన నాయకులు కొత్తచెరువు నాగ విశ్వనాథ్**



**అనంతపురం,జూన్28.అక్షర టైమ్స్:-** మా ఆరాధ్య దైవం.. దైవాంశ సంభూతుడు కొణిదెల పవన్ కళ్యాణ్. ఆయన ఏ బాధ్యత అప్పగించిన చిత్తశుద్ధితో సమర్థవంతంగా నిర్వర్తిస్తాము. తాజాగా జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వేసిన సంస్థాగత నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలో తనకు చోటు కల్పించినందుకు జనసేన నాయకులు కొత్తచెరువు నాగ విశ్వనాథ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాగద్వేషాలకు తావు లేకుండా అధినేత పవన్ కళ్యాణ్ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకంగా చిత్తశుద్ధితో పనిచేస్తానని ఈ సందర్భంగా నాగ విశ్వనాథ్ తెలిపారు. తనకు ఈ అవకాశం వచ్చేందుకు సహకరించిన జిల్లా నాయకులకు కూడా ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం కమిటీ చైర్మన్ వేములపాటి అజయ్ కు కృతజ్ఞతలు తెలుపుతూనే అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందిస్తామని అజయ్ మార్గదర్శకంలో పయనించి సమర్థవంతమైన నాయకత్వంతో కూడిన జిల్లా కమిటీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.


## పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**

**నెహ్రు మున్సిపల్ స్కూల్లో పల్స్ పోలియోను ప్రారంభించిన ఎమ్మెల్యే**


**కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, డీఎంహెచ్ఓ ఈబి దేవి, కమిషనర్ జస్వంత్ కుమార్**

**100శాతం నిర్మూలనకు దగ్గర్లో ఉన్నామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం,జూన్28.అక్షర టైమ్స్:-** పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని.. 5ఏళ్ల లోపు పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించేలా చొరవ తీసుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న నెహ్రు మున్సిపల్ స్కూల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, డీఎంహెచ్ఓ ఈబి దేవి, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్ తో పాటు పలువురు అధికారులు, టీడీపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. అనంతరం కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. పోలియో మహమ్మారి నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే అన్నారు. 100శాతం నిర్మూలనకు మనం దగ్గర్లో ఉన్నామని.. ఇంకా కొంత మంది అవగాహన లేకనో లేదా నిర్లక్ష్యంతోనే ఉంటున్నారన్నారు. అందుకే 5ఏళ్ల లోపు పిల్లలు పోలియో చుక్కలు వేయించే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాలో 2,83,430మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా ఏర్పాట్లు చేశారన్నారు. మొత్తం 1,623 కేంద్రాలతో పాటు బస్టాండ్, రైల్వేస్టేషన్లు ఇలా అన్ని చోట్ల పోలియో చుక్కలు వేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

# గోవిందంపల్లి లో జలదికి తరలిన పీర్లు





**బుక్కరాయసముద్రం,జూన్28.అక్షర టైమ్స్:-** బుక్కరాయసముద్రం మండలంలోని గోవిందం పల్లి తో పాటు పలు గ్రామాలలో మొహరం పండుగను ముస్లిం సోదరులు, కులామతాలకు అతీతంగా పెద్ద ఎత్తున జరుపు కున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పీర్ల పండుగను ఈ సారి కూడా వైభవంగా నిర్వహించు కున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయాగ్రామాలలో గ్రామ వీదుల గుండా పీర్ల శోభాయాత్ర డప్పు వాయిద్యాలతో ఘనంగా పీర్ల పండుగను జరుపు కున్నారు. ఈ పీర్ల ను చూసేందుకు ప్రజలు తరలి వచ్చారు. పీర్ల గుడి ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల్లో భక్తులు పూలు, చక్కెర సమర్పించారు. పలు గ్రామాల్లో హిందువులు, ముస్లీంలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుచప్పుడులతో తెల్లవారుజామున మొహర్రం పండుగలో భాగంగా పీర్ల స్వాములు గ్రామ వీధుల్లోకి రాగా భక్తులు దారిపోడవునా నీరుపోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ పీర్ల పండుగలో , ప్రజలు పాల్గొన్నారు. సాయంత్రం వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ పీర్లను ఎత్తుకొని జలదికి తీసుకువెళ్లారు.

# తాడిమర్రి లో పల్స్ పోలియో విజయవంతం



**తాడిమర్రి,జూన్28.అక్షర టైమ్స్:-** తాడిమర్రి మండలం నందు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0-5ఎమ్మతీం పిల్లలుఅందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగింది టోటల్ టార్గెట్ 2805 మందికి గాను 2725మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని డాక్టర్ హరిత. గోవర్ధన్ రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమమునకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆఫీసర్ ఫిరోజ్ బేగం గారు.హరిత, గోవర్ధన్, లక్ష్మీ దేవి, రామ్ కుమార్, జానకి రామ్, హర్ష వర్ధన్,వైద్య ఆరోగ్యసిబ్బంది పాల్గొనడంజరిగింది,

# దివంగత పెంచలయ్య జ్ఞాపకార్థం సిమెంటు బెంచీలు ఏర్పాటు

## శ్రీ ఆదినారాయణ స్వామికి ప్రత్యేక పూజలు





**హిందూపురం,జూన్28.అక్షర టైమ్స్:-** హిందూపురం పట్టణం బాపూజీ నగర్ కు చెందిన మునిసిపల్ రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికుడు దివంగత బి. పెంచలయ్య జ్ఞాపకార్థం కర్ణాటక ఎల్లోడు గ్రామం శ్రీ ఆదినారాయణ స్వామి కొండ సన్నిధానంలో భక్తాదుల విశ్రాంతి కొరకు ఆయన కుటుంబ సభ్యులు సిమెంటు బెంచీలు రెండు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ ఆదినారాయణ స్వామి వారి స్వామి దర్శనం కొండకు విచ్చేసే భక్తులకు కొండ ఎక్కేటప్పుడు దిగేటప్పుడు విశ్రాంతి కొరకు దారి ప్రక్కన కూర్చోవడానికి సిమెంటు బెంచీలు తమవంతుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివంగత పెంచలయ్య సతీమణి చిట్టెమ్మ, కుమార్తె అల్లుడు లక్ష్మి నాగరాజు , కుమారుడు గంగాధర, శృతి దివ్య, సాయి చరణ్య, నారాయణమ్మ, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా జరిగిన పట్టణ పల్స్ పోలియో కార్యక్రమంలో 96 శాతము నమోదు

## డిప్యూటీ డిఎంహెచ్వో భాగ్యలక్ష్మి



**ధర్మవరం,జూన్28.అక్షర టైమ్స్:-** పట్టణములోని పలు పల్స్ కేంద్రాలలో 96 జాతము నమోదు కావడం జరిగిందని డిప్యూటీ డిఎంహెచ్వో భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో 58 పల్స్ పోలియో భూత్ కేంద్రాలను, ఆరు మొబైల్ టీవీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లలో కూడా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించేందుకు జిల్లా డిఎం అండ్ హెచ్ వో ఫై రోజా బేగం ఆకస్మిక తనిఖీలు చేసి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఈ పల్స్ పోలియో కార్యక్రమం యొక్క వివరాలను అడిగి తెలుసుకుని, పలు రికార్డులను కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు. మొత్తం 11,520 మంది 0-5 సంవత్సర వయసుగల పిల్లలు ఉన్నారని, ఇందులో మొదటి రోజు 10,800 మందికి పల్స్ పోలియో చుక్కలు వేయడంతో 96 శాతం నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఇంకనూ మిగిలి ఉన్న చిన్నారులకు సోమవారం, మంగళవారం రోజులలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలను వేస్తూ నూరు శాతం పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాత్రివేళ బుల్లెట్ పై నగర వీధుల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి

## ప్రజా దర్బార్ లో వచ్చిన సమస్యలపై ఫోకస్

## బుల్లెట్ పై తిరుగుతూ ప్రత్యక్షంగా పరిశీలన

## పవిత్ర మొహర్రం సందర్భంగా ముస్లిం సోదరులతో ఆత్మీయ కలయిక





**అనంతపురం,జూన్28.అక్షర టైమ్స్:-** తెల్లవారుజామున బుల్లెట్ పై నగర వీధుల్లో తిరుగుతూ సమస్యలు తెలుసుకునే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రాత్రి వేళలో కూడా ఆ తరహా పర్యటనలు చేస్తున్నారు. ఇటీవల ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను స్వయంగా తెలుసుకునేందుకు ఆయన శనివారం రాత్రి బుల్లెట్ పై నగర వీధుల్లో తిరిగారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టే ఉద్దేశంతో రాత్రివేళ బుల్లెట్పై నగర ప్రధాన వీధుల్లో ప్రత్యేక పర్యటన నిర్వహించారు. నగరంలోని టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, గుత్తి రోడ్డు, ఓల్డ్ టౌన్ ప్రాంతాల్లో పర్యటిస్తూ వీధిలైట్లు, రహదారుల పరిస్థితులు మరియు ఇతర ప్రజా సమస్యలను పరిశీలించారు. ఎక్కడికక్కడ గుర్తించిన సమస్యలను నోట్ చేసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పవిత్ర మొహర్రం సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి వారి ఏర్పాట్ల గురించి తెలుసుకుని, వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. అనంతరం వారితో కలిసి టీ తాగుతూ కొంతసేపు గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటున్నామని తెలిపారు. నగరంలో గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యత అని, అనంతపురం నగర అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# జేసీ ప్రభాకర్ రెడ్డికి మతిభ్రమించింది

## విశాఖపట్నం పిచ్చాసుపత్రికి జేసీని తరలించండి

## గంజాయి హబ్ గా మారిన తాడిపత్రి

## దాడులు, దౌర్జన్యాలు చేయడమే జేసీ ప్రభాకర్ రెడ్డి లక్ష్యం

## తనకు మద్దతు ప్రకటించిన వారిపై వ్యక్తిగత దూషణలు సరికాదు

## ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



**అనంతపురం,జూన్28.అక్షర టైమ్స్:-** తాడిపత్రి టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జేసీ ప్రభాకర్ రెడ్డికి మతిభ్రమించింది.. విశాఖపట్నం పిచ్చాసుపత్రికి తరలించాలని ఎద్దేవా చేశారు. దాడులు, దౌర్జన్యాలు చేయడమే లక్ష్యంగా జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. తాము ఫిర్యాదులు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదని అంటూ మండిపడ్డారు. ఆదివారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి మాటలు తగ్గించుకుంటే మంచిదని, దాడులు, దౌర్జన్యాలు చేయడమే లక్ష్యంగా జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. నాకు మద్దతు ప్రకటించిన మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ తల్లారి రంగయ్యలను వ్యక్తిగతంగా దూషించడం సరికాదన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధించాలన్నదే మా ఉద్దేశం అన్నారు. మేము ఫిర్యాదులు చేసిన పోలీసులు పట్టించుకోవడంలేదని, నాతో సహా తాడిపత్రి వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారు. టీడీపీ నేతలు దాడి చేస్తే వైసీపీ నేతలపై కౌంటర్ కేసులు చేయడం పెట్టడం దుర్మార్గం అన్నారు. తాడపత్రి ఏఎస్పీగా ఐపీఎస్ అధికారి ఉన్న లా అండ్ ఆర్డర్ సమస్య ఎందుకు వస్తుంది.? జేసీ ప్రభాకర్ రెడ్డి వైఖరిని టీడీపీ ప్రజాప్రతినిలే వ్యతిరేకిస్తున్నారని, జేసీ ట్రావెల్స్ ఫోర్జరీ వ్యవహారాలు చేసింది జేసీ ప్రభాకర్ రెడ్డి. జేసీ ట్రావెల్స్ బస్సులకు నకిలీ రిజిస్ట్రేషన్లు చేసినందుకే జేసీ ప్రభాకర్ రెడ్డి పై కేసులు నమోదయ్యాయన్నారు. ప్రభాకర్ రెడ్డికి పోలీసులంటే గౌరవం లేదని, టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి హబ్ గా తాడిపత్రి మారిపోయిందన్నారు. టీడీపీ నేతలు అసాంఘిక కార్యకలాపాలకు తాడిపత్రి పోలీసులు సహకరించడం దుర్మార్గమన్నారు. ప్రభాకర్ రెడ్డికి మతిభవించింది.. 24 మంది వైసీపీ నేతలు అందు చూస్తానని జేసీ ప్రభాకర్ రెడ్డి బెదిరిస్తున్నారన్నారు. గొడవలు సృష్టించడమే ప్రభాకర్ రెడ్డి లక్ష్మమా.? తన కొడుకు టీడీపీ ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డిని కూడా ఆయన చెడగొడుతున్నారన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రజాస్వామ్య బద్ధంగా రాజకీయాలు చేయండి.. లేదంటే శాంతియుతంగా పోరాటాలు కొనసాగిస్తాం అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హెచ్చరించారు.

# శ్రీ సత్యసాయి జిల్లా కుడో అసోసియేషన్ అధ్యక్షుడిగా నిసార్ యాసీన్ ఎన్నిక



## కార్యదర్శిగా హరిప్రసాద్ నూతన కమిటీ ఎన్నిక



**కదిరి,జూన్28.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా కుడో అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు కదిరి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కుడో అసోసియేషన్ ఎన్నికల అధికారిగా స్టేట్ ప్రెసిడెంట్ ఆలూరి శశిధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలకు గాండ్లపెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లా కుడో అసోసియేషన్ అధ్యక్షుడిగా బి. నిసార్ యాసీన్ ఖాన్, కార్యదర్శిగా హరిప్రసాద్ ఎన్నికయ్యారు. ట్రెజరర్గా దీప్తి, జాయింట్ సెక్రటరీగా శ్రావణి, కోఆర్డినేటర్గా భార్గవ, ఈసీ సభ్యులుగా బాబ్జాన్, పాపారాయుడు, బాబా ఫక్రోద్దిన్, సురేష్ బాబులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు ఓబుల్ రెడ్డి, చెన్నకేశవ కుమార్, రమణ మాట్లాడుతూ.. కుడో క్రీడ ఆంధ్రప్రదేశ్లో కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని, ప్రస్తుతం ఈ క్రీడను శ్రీ సత్యసాయి జిల్లాకు పరిచయం చేయడంతో పాటు కదిరి ప్రాంతంలో పునాది వేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి కుడో క్రీడ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నూతన అధ్యక్షుడు నిసార్ యాసీన్ మాట్లాడుతూ.. కదిరి ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు క్రీడా అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. క్రీడల్లో విద్యార్థులకు మంచి గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కుడో క్రీడా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, రాజు, చిన్నపయ్య, రెడ్డప్ప, హారూన్, రమణ, వెంకటరమణ నాయక్, శ్రీనివాసులు తదితర ఉపాధ్యాయులు, కుడో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న ఇమామ్కు అండగా నిసార్ యాసీన్ ఖాన్

## రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేత





**నల్లచెరువు,జూన్28అక్షర టైమ్స్:-** ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం తన బాధ్యతగా భావించే ఎన్వైపిఎస్(చీఫ్) వ్యవస్థాపకుడు నిసార్ యాసీన్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. నల్లచెరువు మండల కేంద్రంలోని జామియా మస్జిద్ ఇమామ్ అమీర్ ఖాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నిసార్ యాసీన్, ఎవరూ సహాయం కోరకముందే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఇమామ్ అమీర్ ఖాన్తో పాటు స్థానిక నాయకులు వాదులపల్లి అబ్దుల్ ఖాదర్ నిసార్ యాసీన్ సేవాభావాన్ని అభినందించారు. చిన్న వయసులోనే ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు దేవుడు ఆయనకు శక్తి ప్రసాదించాలని ప్రార్థించారు. సమాజంలో అవసరమైన వారికి అండగా నిలిచే ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాము కూడా ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు. అనంతరం నిసార్ యాసీన్, వాదులపల్లి అబ్దుల్ ఖాదర్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వాదులపల్లి షఫీ, నజీర్, మత పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# ధర్మవరంలో విజయవంతంగా జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం

## ధర్మవరం ప్రాంతీయ వైద్యశాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న హరీష్ బాబు

## పోలియో రహిత భారత నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రి సహకరించాలి

## ప్రతి చిన్నారికి రెండు చుక్కలు... పోలియోకు శాశ్వత రక్షణ: హరీష్ బాబు పిలుపు



**ధర్మవరం,జూన్28.అక్షర టైమ్స్:-** పోలియో నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం ధర్మవరం పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలలో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని, ఆసుపత్రికి వచ్చిన జననం నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి రెండు చుక్కలు పోలియోకు శాశ్వత రక్షణ అనే నినాదాన్ని ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని అన్నారు. జననం నుండి 5 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలియో నిర్మూలనలో దేశం గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, పూర్తిస్థాయి రక్షణ కోసం ప్రతి ఏడాది నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాల్లో అందరూ చురుకుగా పాల్గొనడం అవసరమని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలియో రహిత భారతదేశ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న హరీష్ బాబు, తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప పోలియో బూత్లకు తీసుకెళ్లి చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా వర్కర్ల సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నిండు జీవితానికి రెండే చుక్కలు

## ప్రతి ఒక్కరూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించండి

## 14 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ కిరోసిన్ పోతలయ్య

**ధర్మవరం,జూన్28.అక్షర టైమ్స్:-** అట్టహాసంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని పట్టణములోని మూడవ వార్డు మరియు నాలుగో వార్డులో ఆదివారం నిర్వహించారు.14. వార్డు టిడిపి ఇన్చార్జి కిరోసిన్ పోతలయ్య ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.కార్యక్రమంలో 14 వార్డు వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ఏఎన్ఎం ఆర్ పి స్టోర్ డీలర్ సుబ్రహ్మణ్యం మేకల నాగరాజు అంగనవాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెట్ పై ఉచిత అవగాహన, శిక్షణ కార్యక్రమం: యుటిఎఫ్



**ధర్మవరం,జూన్28.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ధర్మవరం డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ నందు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల కొరకు జరగబోతున్న టెట్ పరీక్షా విధానంపై ప్రముఖ సబ్జెక్ట్ నిపుణులు గుండ్లమడుగు రామకృష్ణ సహకారంతో ఉచితంగా అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని యుటిఎఫ్ పట్టణ శాఖ అధ్యక్షులు జింక హరికృష్ణ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి పి.అమర్ నారాయణరెడ్డి ,రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వర కుమారి సీనియర్ యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు హాజరై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ 2010కు ముందు ఉన్న ఉపాధ్యాయులు టెట్ పాస్ అవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తరుణంలో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పార్లమెంటులో చట్టం చేసి 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు నుంచి మినహాయించాలని ఒక వైపున పోరాడుతూనే మరొకవైపున ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష గురించి భయం లేకుండా యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉపయోగపడే మెటీరియల్ కూడా యుటిఎఫ్ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రముఖ సబ్జెక్ట్ నిపుణులు, ప్రభుత్వ గణిత ఉపాధ్యాయులు గుండ్లమడుగు రామకృష్ణ హాజరై సంబంధించిన టెట్ సిలబస్ పై ఉపాధ్యాయులు ఎలా ప్రిపేర్ అవ్వాలి, సైకాలజీ తదితర సబ్జెక్టులను ఏ విధంగా ప్రిపేర్ అవ్వాలి తదితర అంశాలపై మెలకువలతో పాటు శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు.బయాలజీ ఉపాధ్యాయులు డాక్టర్ రామకృష్ణ రూపొందించిన టెట్ మెటీరియల్ ను ఉపాధ్యాయులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు వెంకట కిషోర్, నాగశేఖర్ పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కదిరిలో ఆసక్తికరంగా సాగిన క్రికెట్ పోటీలు

### విజేతల కోసం ఉత్కంఠ పోరు








**కదిరి,జూన్28.అక్షర టైమ్స్:-** కదిరి ఎస్ టిఎస్ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏ సి ఏ కోచ్ నజీర్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం జరిగిన మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను అలరించారు. లెదర్ బాల్ విభాగంలో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఏసీఏ సబ్ సెంటర్ సీనియర్స్ జట్టు ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఏసీఏ సబ్ సెంటర్ సీనియర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 174 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. జట్టు ఆటగాడు షాదాన్ అద్భుత బ్యాటింగ్‌తో 70 పరుగుల హాఫ్ సెంచరీ సాధించి జట్టు విజయానికి బలమైన పునాది వేశాడు. బౌలింగ్‌లో యుక్తి 3 వికెట్లు, నవదీప్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అండర్-19 జట్టు ఏసీఏ బౌలర్ల ధాటికి 100 పరుగులకే పరిమితమైంది. మొహమ్మద్ 40 పరుగులతో పోరాడినా జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. చంద్ర, యునస్ చెరో రెండు వికెట్లు తీసి జట్టు విజయానికి సహకరించారు. టెన్నిస్ బాల్ విభాగంలో జరిగిన మరో మ్యాచ్‌లో కదిరి యంగ్‌స్టర్స్ జట్టు, కదిరి టైటాన్స్ జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన కదిరి యంగ్‌స్టర్స్ జట్టు 20 ఓవర్లలో 142 పరుగులు సాధించింది. సిద్ధిక్ 46 పరుగులతో రాణించగా, బౌలింగ్‌లో బాలాజీ 6 వికెట్లు తీసి సత్తా చాటారు. 142 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కదిరి టైటాన్స్ జట్టు యాగ్నేష్ బౌలింగ్ ధాటికి కుప్పకూలింది. యాగ్నేష్ 6 వికెట్లు పడగొట్టడంతో టైటాన్స్ జట్టు 107 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ క్రికెట్ పోటీలను కదిరి మండల క్రికెట్ సంఘం సభ్యులు, సీనియర్ క్రీడాకారులు, ప్లేయర్స్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు వీక్షించి క్రీడాకారులను అభినందించారు.

# ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించండి: ఎంపీపీ దాసరి సునీత





**బుక్కరాయసముద్రం,జూన్28.అక్షర టైమ్స్:-**పోలియో రహిత సమాజనిర్మాణానికి ప్రతిఒక్కరూభాగస్వాములుకావాలని,ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియోచుక్కలు వేయించాలని ఎంపీ వి దాసరి సునీత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ.బి దేవి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న పెద్దమ్మ టెంపుల్ దగ్గర ఉన్న పల్స్ పోలియో బూతులు లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి చిన్నారులకు పోలియో చుక్కలు వేసికార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మరియు డాక్టర్ ఇ. బి. దేవి మాట్లాడుతూ.. పల్స్ పోలియో ప్రతి చిన్నారికి రక్షణకవచమని అన్నారు. పోలియో వ్యాధిని పూర్తిగానిర్మూలించాలంటే ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికిపోలియో చుక్కలు అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యంచేయకుండా తమ పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియోచుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి ప్రసన్న భారతి జిల్లా మలేరియా ఓబులు జిల్లా ఐసిడిఎస్ పిడి ఇంచార్జ్ సాజిదా సిడిపిఓ లలితమ్మ డాక్టర్ తెహర్నూష డాక్టర్ షర్మిల ఈవో ఆర్ డి సదాశివ పంచాయతీ అధికారి శ్రీనివాసులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు కొండమ్మ వర్కర్లు,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# నిడి గల్లులో పోలియో రహిత భారత్ కోసం పల్స్ పోలియో



**తాడిమర్రి,జూన్28.అక్షర టైమ్స్:-** రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు వై.సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు పోలియో రహిత భారత్ కోసం చేపట్టినటువంటి పోలియో చుక్కల కార్యక్రమం ఈరోజు ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామం ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిరు.పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం లో పాల్గొన్నటువంటి భారతీయ జనతా పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెంచు గార్ల రామాంజనేయులు ఈ సందర్భంగా 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించడం వలన "భారతదేశాన్ని పోలియో రహిత "దేశంగా నిలబెట్టే ఈ గొప్ప బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడం నాకెంతో సంతోషంగా ఉంది చిన్ననాటి ఆరోగ్యం బంగారు భవిష్యత్తుకు పునాది ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించడం వలన పిల్లల రోగ నిరోధక శక్తి పెరిగి జీవితంలో పోలియో లాంటి ప్రమాదకరమైన వ్యాధి రాకుండా ఉంటుందని ఆరోగ్యకరమైన చిన్నారులే రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శకాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిత,అలేఖ్య ఆశ వర్కర్ రత్నమ్మ, అంగన్వాడి సిబ్బంది భూలక్ష్మి దేవి పాల్గొన్నారు

# వినోద రంగంలో వినూత్న మార్పులు





సరళీకృత ఆర్థిక విధానాల ఆలంబనతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం సమాచార, వినోద రంగాల రూపురేఖలను నిత్యనూతనంగా మార్చి వేస్తోంది. ఒకప్పుడు టెలివిజన్ అంటే సంపన్నులకు ఒక ప్రతిష్ఠా చిహ్నం. అందులోనూ రంగుల టీవీ మరీ కొద్దిమందికి మాత్రమే పరిమితం. 1982లో ఢిల్లీలో ఆసియా క్రీడోత్సవాలు మొదలయ్యే వరకు భారతదేశంలో రంగుల టీవీ అనేది అత్యధికులకు తెలియదు. ఆసియాడ్ క్రీడోత్సవాలు దుబారా ఖర్చు అని జనతా ప్రభుత్వం వాటి నిర్వహణ నుంచి తప్పుకోవాలని యోచిస్తున్న సమయంలోఇందిరా గాంధీ మళ్ళీ అధికారంలోకి వచ్చారు. దేశప్రతిష్ఠను ఇనుమడింపజేయడానికి ఆసియాడ్ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆమె నిర్ణయించారు. ఇందిరా గాంధీ ఆసక్తిని ఎక్కడో దుబాయిలో ఉంటున్న మనూ (మనోహర్) ఛాబరియా అనే ప్రవాస భారతీయుడు గమనించి భారత్‌లో విదేశీ టీవీ సెట్ల బహుమతి పథకానికి శ్రీకారం చుట్టాడు. ప్రవాస భారతీయులు స్వదేశంలో ఎవరికైనా ఒక కలర్ టివి సెట్‌ను రాయితీతో కూడిన 190 శాతం కస్టమ్స్ సుంకం చెల్లించి బహుమతిగా ఇవ్వవచ్చనే ఇందిరా గాంధీ ప్రభుత్వ నిర్ణయం వెనుక మనూఛాబరియా ప్రేరణ, ప్రోత్సాహం ఉంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో సుప్రసిద్ధ జపనీస్ సంస్థ సోనీకి దుబాయిలో విక్రేతగా ఉన్న జుంబో ఎలక్ట్రానిక్స్ యాజమాని మనూ ఛాబరియా. దుబాయితో పాటు మొత్తం గల్ఫ్ దేశాల నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళే ప్రతి భారతీయుడి వెంట ఒక టీవీ సెట్ పంపించిన వ్యాపారశ్రేష్ఠుడు మనూ ఛాబరియా. అంతేకాకుండా ఒక్క దుబాయి నుంచే ఏడు ప్రత్యేక కార్గో విమానాల ద్వారా కలర్ టెలివిజన్లను భారతదేశానికి పంపించగా వాటికి కస్టమ్స్ సుంకం చెల్లించడానికి జనాలు ఉదయం నుంచి రాత్రి వరకు క్యూలో నిలబడేవారు! చెన్నై, ముంబైలలో క్యూల వద్ద తొక్కిసలాట జరిగి పోలీసు లాఠీ చార్జి వరకు పరిస్థితి చేయిదాటిపోయిన సందర్భాలూ ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో మొదటిసారిగా మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని ప్రభుత్వం అంచనా వేసిన సందర్భం అది.

నలుపు, తెలుపు సాంకేతికత మాత్రమే తెలిసిన దూరదర్శన్, రంగుల సాంకేతికతల్లో శిక్షణ పొందడానికై తమ సిబ్బందిని విదేశాలకు పంపించింది. రంగుల టీవీలో ఆసియాడ్ క్రీడోత్సవాలను వీక్షించడం ఒక అద్భుతం. ఆ తరం వారికి ఒక అవిస్మరణీయమైన అనుభవం.పరుగుల రాణి పి.టి. ఉషాను,నాటి ప్రధాని ఇందిరా గాంధీనిరంగులలో చూడడం భారత ప్రజలకు అదేతొలిసారి. ఆసియాడ్ ప్రత్యక్ష ప్రసారం తర్వాత, హిందీ సీరియల్ హామ్ లోగ్ భారతదేశంలో ప్రథమ రంగుల ప్రసారం కాగా ఆ తర్వాత వచ్చిన రామానంద్ సాగర్ 'రామాయణ్' ఒక చరిత్రను సృష్టించి పరోక్షంగా బిజెపి బలం పుంజుకోవడానికి దోహదం చేసింది. గల్ఫ్ దేశాల నుంచి ఏరికోరి మరీ తీసుకువచ్చే కలర్ టీవీ సెట్లే ప్రధాన దిక్కుగా ఉన్న కాలం నుంచి థియేటర్‌కు వెళ్ళకుండానే చేతిలోని మొబైల్ ఫోన్‌పై సినిమాలు వీక్షించే నేటికాలం వరకు వినోద రంగంలోఅనేకానేక మలుపులు చోటు చేసుకున్నాయి. ఓటీటీ విధానానికి దేశ వ్యాప్తంగా హిందీ కంటే తెలుగు, తమిళభాషా సినిమాలకు ఆదరణ అధికంగా ఉంది. వకీల్ సాబ్, జై భీం, తాజాగా పుష్ప సినిమాలే ఇందుకు నిండు నిదర్శనాలు. ఇప్పుడు దేశంలో ఉన్న స్మార్ట్ టీవీసెట్లలో యూ ట్యూబ్ వీక్షణ సదుపాయం ఉండటమే కాకుండా టీవీ ఉత్పాదక సంస్థలే కొన్ని చానళ్ళను ప్రమోట్ చేస్తున్నాయి. వీటిలో అత్యధికం చైనాకు చెందినవి కావడం ఇక్కడ గమనార్హం. పది బిలియన్ డాలర్ల భారతీయ వినోద టీవీ మార్కెట్‌పై సోనీ టీవీ ఉత్పాదక సంస్థకు అనుబంధంగా ఉన్న సోని ఎంటర్‌టైన్‌మెంట్, జీటీవీ రెండు కలిసి రానున్న కాలంలో ఒక నూతన ఒరవడి సృష్టించనున్నాయి. ఒక్క వార్తలే కాదు, ఏ రకమైన వినోదం ప్రజలకు అందించాలి, ప్రజలు ఏది చూసి నవ్వాలి, ఏడ్వాలి అనేది కూడ ప్రజలకు సంబంధం లేకుండా జరుగనుంది. ఇప్పుడు దేశంలోని వార్తాప్రసార రంగంలో ఉన్న సంకుచిత ధోరణి ముమ్ముందు వినోద రంగానికి కూడ వ్యాపించనుంది. రంగుల టీవీని ఒక్క వినోద రంగానికే కాకుండా అధికార పీఠం పదిలపర్చుకోవడానికి ఏ విధంగా మలుచుకోవాలో పాలకవర్గాలపెద్దలు ఇప్పటికే చేసి చూపించారు. ఇక ముందు కూడ సామాజిక మాధ్యమాల ఆసరాతో వారు అదే వ్యూహాన్ని అనుసరిస్తారనడంలో సందేహం లేదు.

### నగదు,సెల్ ఫోన్లను అందజేసిన

# ధర్మవరం జిఆర్పి రైల్వే పోలీసులు



**ధర్మవరం,జూన్28.అక్షర టైమ్స్:-** కర్ణాటక రాష్ట్రం పావగడలోని వై ఎన్ ఎస్ కోట గ్రామానికి చెందిన ఫయాజ్ భాష నెల్లూరులో జరిగిన రొట్టెల పండుగకు వెళ్లి తిరిగి వచ్చు ప్రయాణంలో నర్సాపూర్ ఎక్స్ప్రెస్ రైలులో తన స్వగ్రామానికి వస్తున్నారు. మదనపల్లి రైల్వే స్టేషన్ దగ్గర తన హ్యాండ్ బ్యాగ్ ను పోగొట్టుకున్నాడు. దీంతో ధర్మవరం చేరుకోగా అక్కడి జిఆర్పి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న జి ఆర్ పి పోలీసులు విచారణ చేపట్టి, అనంతరం వారు మాట్లాడుతూ సెల్ఫోన్ లొకేషన్ ఆధారంగా ధర్మవరం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నాలుగు వద్ద గుర్తించి పరిశీలించడం జరిగిందన్నారు. అక్కడ ఉన్న స్వీపర్సును పురాయించగా రైలులోని ఎస్-2 కోచ్ బాత్రూం సమీపంలో హ్యాండ్ బ్యాగ్ ను స్వీపర్ ప్రసన్న మహాలక్ష్మి కు దొరకడం జరిగిందన్నారు. పై అధికారుల ఉత్తర్వులు మేరకు ఫిర్యాదు చేసిన ఫయాజ్ భాషకు స్వాధీన పరిచారు. స్వాధీన పరిచిన వాటిలో మూడు సెల్ ఫోన్లు (విలువ 16,000) ఆధార్ కార్డులు ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఆర్పి పోలీస్ సిబ్బంది షణ్ముఖనంద రెడ్డి, రుక్సానా తదితరులు ఉన్నారు.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న దూది జయ రామాంజనేయులు



**తాడిమర్రి,జూన్28.అక్షర టైమ్స్:-** జనసేన పార్టీ నిర్మాణ సారధి సమాచారం కమిటీ కార్యాచరణ సమావేశంలో హిందూపూర్ పార్లమెంట్ నిర్మాణ సారధి సమాచార సేకరణ కమిటీ సీనియర్ నాయకులు తాడిమర్రి మండలం రామాపురం గ్రామానికి చెందిన దూది జయ రామాంజనేయులు ప్రత్యేక గుర్తింపు పొందారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఆయన నియామక ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దూది జయ రామాంజనేయులు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలను అప్పగించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ బలోపేతానికి కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానానికి ఎంతో ప్రోత్సాహం అందించారని తెలిపారు. కులాలకు అతీతంగా సమాజాన్ని కలిపే జనసేన పార్టీ సిద్ధాంతాలను ఆచరిస్తూ, దళిత వర్గానికి చెందిన తనను రాజకీయంగా ప్రోత్సహించడం పట్ల ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని జయ రామాంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు మరింత చురుకుగా పనిచేస్తూ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# పామిడిలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



**పామిడి,జూన్28.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని నాగిరెడ్డి కాలనీలో ఏఎన్ఎం కృష్ణకుమారి నేతృత్వంలో ఆదివారం స్థానిక నాగిరెడ్డి కాలనీలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో తొలి రోజు 209 మందికి చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల గూర్చి ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరంలోపు గల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించుకోవాలని, రెండు చుక్కలు వారి జీవిత భవిష్యత్తులో వికలాంగులు కాకుండా కాపాడిన వారు అవుతారని, రహిత సమాజంను నిర్మించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి,ఏఎన్ఎం కృష్ణకుమారి, అంగనవాడి ఆయా జ్యోతి, ఆశా వర్కరు శోభారాణి, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు



**తాడిమర్రి,జూన్28.అక్షర టైమ్స్:-** తాడిమర్రి మండలంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో పలు అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.తాడిమర్రి లో తెలుగుదేశం నాయకులు మల్లప్ప గారి రామ్మోహన్ రెడ్డి పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి పోలియో యొక్క ప్రాధాన్యతను పోలియో చుక్కలు ప్రాధాన్యతను చిన్నపిల్లలు తల్లిదండ్రులకు వివరించారు,ఇంకా ఎవరైనా పోరా చెక్కులు వేయించుకోకుంటే సోమవారం వేయించుకోవాలని కోరారు, నిడిగల్లులో మాజి సర్పంచ్ నిడిగల్లు భూషణ్ బిజెపి నాయకులు రామాంజనేయులు పాల్గొని పోలియో చుక్కలు వేసి గ్రామంలో ఇంకా ఎవరైనా చెక్కలు వేయించుకోకపోతే సోమవారం వేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు